


# నవభూమి తెలంగాణ

అనుబంధం

30 సెప్టెంబర్,2024 సోమవారం పేజీలు:6

www.epaper.navabhoomi.in


## డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్‌కి

# ఘనంగా సన్మానం



### గౌరవ డాక్టరేట్,భారత సేవా రత్న అవార్డు గ్రహీత

**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి సెప్టెంబర్ 29 ( నవభూమి) :** జైపూర్ మండల కేంద్రం వేలాల గ్రామంలో యాదవ హక్కుల పోరాట సమితి మంచిర్యాల జిల్లా యూత్ అధ్యక్షులు శేషిదర్ యాదవ్,ఎమ్మార్పీఎస్ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిళ్ల మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ కి రెండవసారి సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ భారత సేవా రత్న అవార్డు రావడం సందర్భంగా ఆయనను మర్యాద పూర్వకంగా ఆహ్వానించి యాదవ సంఘం నాయకుల తో కలిసి ఘనంగా శాలువాతో సన్మానించారు.

డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ గొల్ల కురుమల కోసం అహర్నిశలు పరితపిస్తూ అనేక సామాజిక సేవలు చేస్తూ ఉన్నత స్థానం అవార్డ్స్ పొందడం హర్షించదగ్గ విషయం అన్నారు. డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ మాట్లాడుతూ గొల్ల కురుమల నిరుద్యోగులుగా ఉంటున్నారు.

వారికి పశుసంవర్ధక శాఖలో ఉద్యోగ అవకాశాలు సీజన్లో వ్యాధుల పట్ల కురుమలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాజకీయ రంగాలలో ముందుండాలని వేలాల మల్లన్న స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పదవులు యాదవులకే ప్రాధాన్యత కల్పించాలని గట్టు మల్లన్న గుడికి ఇద్దరు ఒగ్గు పూజలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు మాయ సమ్మయ్య యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మాయ సంతోష్ యాదవ్, బాపు గంద్రకోట సది యాదవ్, గెల్లు సాయిలు యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

# చెక్కులు వచ్చినా ఆలస్యం చేయటంలో మర్మమేమిటి

- పోతంశెట్టిపల్లి కమాన్ రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే
- ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**నర్సాపూర్-నవభూమి:** కళ్యాణ లక్ష్మి చెక్కులు మంజూరై నెలలు గడుస్తున్నా లబ్ధిదారులకు పంపిణీ చేయడంలో అంతర్యం ఏమిటని నర్సాపూర్ శాసన సభ్యురాలు వాకిట సునీత లక్ష్మారెడ్డి ప్రశ్నించారు. ఆదివారం నాడు కొల్చారం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. పోతంశెట్టిపల్లి చౌరస్తా కమాన్ వద్ద మెదక్ సంగారెడ్డి ప్రధాన రహదారి గుంతలు పడి నీటితో నిండి ఉండడంతో వెళ్లే వాహనదారులు ఇబ్బందులు గురవుతు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాన్ని సందర్శించిన ఎమ్మెల్యే ఆర్ అండ్ బి శాఖ ఈఈ తో ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడి త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.అలాగే రంగంపేటలో పాడెపు నారాయణ కుమారుడు నిఖిల్ దశదినకర్మకు హాజరై చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు. నారాయణ దంపతులను కుటుంబ సభ్యులను ఓదార్చి అధైర్య పడద్దని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్తా, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్ కుమార్, ఏడుపాయల మాజీ డైరెక్టర్ కొమ్ముల యాద గౌడ్, బాగా రెడ్డి, నాయకులు ముత్యం గారి సంతోష్,సత్యం గౌడ్, మాజీ సర్పంచులు నెల్లి కిష్టయ్య, యాదగిరి, మాజీ కో ఆప్షన్ మెంబర్ ఆజాం, సాయిని రాజేష్, సిద్ధి రాములు, సోమ నర్సింలు, పులబోయిన మల్లేష్,తదితరులు ఉన్నారు.



# జడ్చర్ల అభివృద్ధికి అండగా అనిరుద్ రెడ్డి

- అభివృద్ధికి మారుపేరు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేశ్వర్ రెడ్డి



**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** జడ్చర్ల నియోజకవర్గం సంపూర్ణ అభివృద్ధికి కేవలం ఎనిమిది నెలల పాలనలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నారని బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేశ్వర్ రెడ్డి కొనియాడారు. జడ్చర్ల నియోజకవర్గం లోని బాలానగర్, రాజాపూర్, నవాబుపేట, ఊరుకొండ పేట, మిడ్జిల్ తదితర మండలలకు అధిక ప్రాధాన్య ఇచ్చి అన్ని గ్రామాలను, తాండాలను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గం లోని మండలాలకు ఇండోర్ స్టేడియం, ఆర్ అండ్ బీ పంచాయతీరాజ్ శాఖల కోట్ల రూపాయలు విలువచేసే రోడ్లు మంజూరు చేస్తున్నారని తెలిపారు. ఇతర మండలాల కంటే జడ్చర్ల నియోజకవర్గం లోని మండలాలను అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే కృత నిశ్చయంతో పాటు పడుతున్నారని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బూట్లను సైతం ఉచితంగా పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకుంటున్నారని వెల్లడించారు. ఇచ్చిన హామీ మేరకు అవసరమైన నిధులను తీసుకొచ్చి మండలాలను, గ్రామాలను, తండాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని తెలిపారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని రంగాలను నిర్వీర్యం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి పరుస్తున్నారని రాజేశ్వర్ రెడ్డి ప్రశంశించారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ బాలకృష్ణ కుటుంబానికి

# ఆర్థిక సహాయం అందజేసిన ఫ్యామిలీ ఫ్రెండ్స్

**వీపనగండ్ల, సెప్టెంబర్ 30 నవభూమి :** వీపనగండ్ల మండల కేంద్రంలో ఫీల్డ్ అసిస్టెంట్ దయ్యపు బాలకృష్ణ (41) ఈనెల 21వ తేదీన మరణించిన విషయం తెలిసిందే. ఈ నెల 29 వ తేదీ ఆదివారం దయ్యపు బాలకృష్ణ దశ దిన కార్యక్రమం నిర్వహించగా ఫ్యామిలీ ఫ్రెండ్స్ అందరూ పాల్గొని బాలకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా బాలకృష్ణ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవడానికి తమవంతుగా 50 వేల రూపాయల ఆర్థిక సహాయం దయ్యపు బాలకృష్ణ భార్య శిల్ప కు అందించారు. తమ పరిస్థితిని అర్థం చేసుకొని తమ పిల్లల భవిష్యత్తు కోసం ఆర్థిక సహాయం అందించిన ఫ్యామిలీ ఫ్రెండ్స్ సభ్యులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి రాధాకృష్ణ, డాక్టర్ వంశీకృష్ణ, కుమార్, బలరాం, కురుమయ్య, కృష్ణ, బి. వెంకటేష్, దయ్యపు మోహన్, దయ్యపు.రాముడు, జొల్లు. గంగన్న, మండ్ల కురుమయ్య, దయ్యపు నాగ శేషయ్య, జనం సాక్షి విలేఖరి నాగేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ ఫ్రెండ్స్ సభ్యులు మాట్లాడుతూ... తమ ఫ్యామిలీలో ఎవరికి ఎలాంటి సమస్యలు మా కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



నవభూమి


# నేడు విండో సమావేశం

**చొప్పదండి,సెప్టెంబర్29(నవ భూమి):** చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజనసభ సోమవారం ఉదయం 10 గంటలకు సంఘ కార్యాలయంలో నిర్వహించబడుతుందని సీఈఓ కళ్లెం తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సంఘ సమావేశానికి సభ్యులందరూ సకాలంలో తప్పక హాజరు కావాలని కోరారు.

# డిసిసిబిడైరెక్టర్ కిషన్ నాయక్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన కౌన్సిలర్

## మోముల స్వాతి రాజకుమార్, వారి మిత్రబృందం



**వికారాబాద్ సెప్టెంబర్ 29 నవభూమి జిల్లా ప్రతినిధి :** డిసిసిబి డైరెక్టర్ గా నియమితులైన పిఎసిఎస్ మాజీ చేర్మన్ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కిషన్ నాయక్ ని ఆదివారం తన నివాసంలో గాంధీ వినాయక యువజన సంఘం అధ్యక్షుడు మోముల రాజ్ కుమార్ గారు మరియు వారి మిత్రు బృందంలి కలిసి అభినందనలు తెలియజేసీ సన్మానించారు, మోముల రాజ్ కుమార్ మాట్లాడుతూ కిషన్ నాయక్ రైతులకు ఎంతో సేవ మరియు వారి అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలియజేస్తూ, వారు మరెన్నో ఉన్నత మైన పదవులు చేపట్టాలని అన్నారు, ఈ యొక్క కార్యక్రమంలో మోముల రాజుకుమార్ తో పాటు వారి మిత్రులైన,సాయి, కన్న, వై. రాజు కుమార్, సంతోష్, పర్మేశ్, రమేష్ యాదవ్,చంద్రశేఖర్, ప్రకాష్ పాల్గొన్నారు.

# మెదక్ వెస్లీ హై స్కూల్‌లో 1993-94 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మెదక్ ప్రతినిధి నవభూమి :** చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదివారం మెదక్  మెదక్ పట్టణంలోని వెస్లీ కో ఎడ్యుకేషన్ హై స్కూల్ 1993? 94 పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్నికొందరు  పూర్వ విద్యార్థులు ఆర్గనైజింగ్ కమిటీగా విజయానంద్, జనార్ధన్, చంద్రశేఖర్, ఆనంద్, ప్రభుదేవా, చరణ్, లాయక్, అలీఖాన్, జానీ, సులేమాన్, నర్సింలు, మధుసూదన్ లుకార్యక్రమం ఏర్పాటు కు కృషి చేయగా సుమారు  1వంద మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆ నాటి గురువులు అధ్యాపకులు నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యా బోధన చేసిన గురువులను సత్కరించుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పూర్వ విద్యార్థుల్లో కొందరు విదేశాలలో ఉన్నవారు సైతంహాజరు కనాప్పటికి కార్యక్రమం కోసం ఫసల్లుల్లాఖాన్,రమేష్ లు  బహుమతులు అందించడానికి ముందుకు వచ్చారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం కు ఉపాధ్యాయులు నర్సింగరావు కులకర్ణి ,శ్రీనివాసరావు , స్వర్ణలత , చిన్న కమల వజ్ర,సత్యదాస్,హాజరై పూర్వ విద్యార్థులకు ఆశీర్వాదాలు అందజేశారు.



## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం

# రైతును రాజు చేయడమే లక్ష్యంగా పనిచేస్తుంది

◆ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేమారెడ్డి






**వికారాబాద్ సెప్టెంబర్ 29 నవభూమి జిల్లా ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి రైతన్నలను రాజులుగా చేయాలని తపనతో పనిచేస్తున్నారని దసరా నాటికి రైతుల ఖాతాల్లో ఎక్కడాకు 15000 మొదట దఫా 7500 చెల్లించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేమారెడ్డి పేర్కొన్నారు ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల ను పకడ్బందీగా అమలు పరుస్తూ అభివృద్ధి పథంలో పైనిస్తుందన్నారు రైతులకు ఇప్పటికే రెండు లక్షల రూపాయల రుణమాఫీ 500 కి వంట గ్యాస్ ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ రాజు ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పది లక్షల మేర కార్పొరేట్ వైద్యం సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కింది అన్నారు రేషన్ కార్డు లేకున్నా అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాలు ఐదు లక్షల రూపాయలతో నిర్మించి ఇస్తామని త్వరలో ఇళ్ల నిర్మాణం కూడా ప్రారంభిస్తామని ఆయన అన్నారు ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు మానుకొని పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సలహాలు సూచనలు ఇచ్చి సహకరించాలని ఆయన సూచించారు రైతు భరోసా నిధులు దసరా లోపు రైతుల అకౌంట్లో నేరుగా పడతాయని దళారుల వ్యవస్థ లేకుండా చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఒకటే అన్నారు స్థానిక శాసనసభ్యులు తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నేచుత్వంలో వికారాబాద్ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## సరిగమప సీజన్ 16 ది నెక్స్ట్ సింగింగ్

# యూత్ ఐకాన్ గ్రాండ్ లాంచ్

◆ ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు.

◆ అక్టోబర్ 6 నుండి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు, మీ జీ తెలుగులో!




**వరంగల్, 27 సెప్టెంబరు (నవభూమి) :** జీ తెలుగు ఆవిర్భావం నుంచి విలక్షణమైన ఫిక్షన్, నాన్ ఫిక్షన్ షోలు, సూపర్ హిట్ సినిమాలతో ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించేందుకు నిరంతరం కృషి చేస్తోంది. వినోదాల పరంపరను కొనసాగిస్తూ జీ తెలుగు పాపులర్ షో సరిగమప సరికొత్త సీజన్తో వచ్చేస్తోంది. మట్టిలోని మాణిక్యాలను వెలికితీస్తూ అత్యంత ప్రేక్షకాదరణతో విజయవంతంగా 15 సీజన్లు పూర్తిచేసుకున్న జీ తెలుగు సరిగమప తన తదుపరి సీజన్ను ఘనంగా ప్రారంభిస్తోంది. సరిగమప సీజన్ -16 ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ సెప్టెంబర్ 29న, సా.ఎ 6:00 ప్రారంభం, అక్టోబర్ 6 నుండి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు మీ జీ తెలుగులో మాత్రమే!తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన గాయకులకు ప్రోత్సహించే లక్ష్యంతో డ్యాన్సింగ్, సింగింగ్ షోలతో మట్టిలో మాణిక్యాలను గుర్తిస్తోంది జీ తెలుగు. ఇందులో భాగంగానే విజయవంతంగా 15 సీజన్లు పూర్తి చేసుకున్న సింగింగ్ షో 'స రి గ మ ప' కొత్త సీజన్ ప్రారంభం కానుంది. ఈ సీజన్లో గాయనీ గాయకులు విలేజ్ వోకల్స్, సిటీ క్లాసిక్స్, మెట్రో మెలోడీస్ అనే మూడు జట్లుగా పోటీపడతారు. ఈ జట్లకు మెంటర్లుగా రేవంత్, రమ్య బెహరా, అనుదీప్ దేవ్  నాయకత్వం వహిస్తారు. ఈ సీజన్ కు ఎనర్జిటిక్ యాంకర్ శ్రీముఖి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తుండగా, సంగీత దర్శకుడు కోటి, ప్రముఖ గాయని ఎస్పీ శైలజ, పాటల రచయిత కాసర్ల శ్యామ్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించనున్నారు. జీ తెలుగు చీఫ్ కంటెంట్ ఆఫీసర్ – అనురాధ గూడూరు మాట్లాడుతూ, "యువ, అసాధారణ ప్రతిభావంతులకు ఎల్లప్పుడూ లాంచ్ ప్యాడ్ గా ఉన్న జీ తెలుగు సరిగమప సీజన్ 16 ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. ఈ సీజన్లో సింగింగ్ యూత్ ఐకాన్ కోసం పోటీ జరుగుతుంది. ప్రతి సీజన్ మాదిరిగానే ఈ సీజన్లోనూ ప్రతిభావంతులైన గాయనీ గాయకులను ప్రోత్సహించడమే మా లక్ష్యం. ఇప్పటికే మనం చూసిన ఎనర్జీ, ప్యాషన్, టాలెంట్ చెప్పుకోదగ్గవి. తమ కలలను నిజం చేసుకోవడమే కాకుండా లక్షలాది మందికి స్ఫూర్తినిచ్చే ఓ వేదికను అందించడమే మా ఉద్దేశం. ఈ సీజన్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటుందని  ఆశిస్తున్నాం' అంటూ ధీమా వ్యక్తం చేశారు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ హృదయ దినోత్సవం

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి :** ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ధరణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లయన్స్ క్లబ్ మహబూబాబాద్ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) కాళోజి వాకర్స్ ఉషోదయ వాకార్స్ కాఫీ క్లబ్ మెంబెర్స్ ఆధ్వర్యంలో వాకథన్ కార్యక్రమం స్థానిక బస్టాండ్ వివేకానంద బొమ్మ దగ్గర నుండి ఎన్టీఆర్ స్టేడియం వరకు జరిగింది.లిధరణి హాస్పిటల్ హృదయ సంబంధిత డాక్టర్స్ డా, అశోక్ కుమార్ డా భగీరత్ గారు కార్డియాక్ అరెస్ట్ అయినా వెంటనే సీపీఆర్ చేసి ఎలా ప్రాణాలు కాపాడాలో చేసి చూపించారు.హృదయ సంబంధ సమస్యలు రాకుండా ఉండేందుకు ఆరు రకాల విషయాలను డైట్ ఫుడ్  వ్యాయామం మత్తు వ్యసనాలు  ఒత్తిడి  స్క్రీనింగ్ టెస్ట్  సరైన సమయానికి మందులను వాడడం చూసుకోవాలని సూచించారు.లిఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిదిగా విచ్చేసిన  ప్రెసిడెంట్ డా, నెహ్రూ  మరియు విశిష్ట అతిధిగా విచ్చేసిన ధరణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా, దేవిరెడ్డి మాట్లాడుతూ హృద్రోగా సమస్యలు రాకుండా ఉండేందుకు పలు రకాల సూచనలు చేసారు.లిఈ కార్యక్రమం లో ధరణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం లయన్స్ క్లబ్ మహబూబాబాద్ పాల్గొన్నారు



# భీమారం మండలంలో పోషణ మహా మహోత్సవాలు





**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి సెప్టెంబర్ 29 ( నవభూమి) :** భీమారం మండల కేంద్రంలో పౌష్టికాహార అవగాహన సదస్సులో తల్లి మరియు బిడ్డ ఆరోగ్యానికి పౌష్టికాహారం ఎంతో అవసరమని అంగన్వాడి సూపర్వైజర్ రజిత అన్నారు. భీమారం మండలంలో పోషణ మహా మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు, బాలింతలకు, కిశోరా బాలికలకు, పౌష్టిక ఆహారం గురించి తెలియజేశారు. ప్రతి ఒక్కరు పండ్లు, పాలు, ఆకుకూరలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ సి డి పి ఓ శ్రావణి,భీమారం మండలంలోని అంగన్వాడీ టీచర్స్. ఆయాలు, మహిళలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సంఘం మండల ప్రధాన కార్యదర్శిగా శ్రీలత



**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** బాలానగర్ మండల అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శిగా శ్రీలతను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సంతోషకరమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ నాయక్ తదితరులు పేర్కొన్నారు. ఆదివారం ఈ మేరకు బాలనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ నాయక్, ఓబీసెల్ మండల అధ్యక్షులు పొట్లపల్లి యాదయ్య, రఫిక్, లక్ష్మణ్ నాయక్, రాజు, శివకుమార్, చెన్నయ్య తదితరులు శ్రీలతను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆర్అండ్‌బీలో సగం ఖాళీ

**పెద్దపల్లి-నవభూమి :** పెద్దపల్లి జిల్లాలోని ఆర్అండ్‌బీ శాఖను సిబ్బంది కొరత వేధిస్తున్నది. దీంతో రూ.కోట్ల విలువైన రోడ్లు, భవన నిర్మాణాలు, మరమ్మతు పనులపై పర్యవేక్షణ లేక నాణ్యతా ప్రమాణాలు ఉండడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. జిల్లా కేంద్రంలో ఈఈ ఆఫీస్‌తో పాటు, పెద్దపల్లి భవనాల డివిజన్ కార్యాలయం, పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్‌లో సబ్ డివిజన్లు ఉన్నాయి. ఈ కార్యాలయాల్లో 50 సాంక్షన్ పోస్టులు ఉండగా 26 మంది మాత్రమే పని చేస్తున్నారు. ఒకో సబ్ డివిజన్‌కు డిప్యూటీ ఇంజినీర్ ఉండాలి. కానీ, మంథని, పెద్దపల్లికు మాత్రమే డీఈలు ఉండగా, వారికే పెద్దపల్లి, సుల్తానాబాద్ సబ్ డివిజన్‌ల అదనపు బాధ్యతలు అప్పగించారు. 10 ఏఈఈ, ఏఈ పోస్టుల్లో ఇద్దరిద్దరు మాత్రమే ఉన్నారు. ఇద్దరు ఏఈఈల్లో ఒకరు పెద్దపల్లి డివిజన్లో, మరొకరు మంథని డివిజన్లలో పని చేస్తున్నారు.

# మాల్ బస్టాండ్‌కు బస్సులు వచ్చేలా చొరవ చూపండి

- ఎమ్మెల్యే మల్ రెడ్డికి విన్నవించిన కాంగ్రెస్ నేతలు
- ఎంపీడీఓ పరిశీలించాలని ఆదేశించిన ఎమ్మెల్యే



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 29 (నవభూమి ప్రతినిధి) :** మాల్ గ్రామంలో ఆర్టీసీ బస్టాండ్ కు కేటాయించిన స్థలంలోకి బస్సులు వచ్చేలా చొరవ చూపాలని యాచారం కాంగ్రెస్ నాయకులు స్థానిక శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డిని కోరారు. ఆదివారం నగరంలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి మాల్ గ్రామంలో బస్టాండ్ స్థలంలోకి బస్సులు రాక ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను వివరించారు. దసరా పండుగ లోపల బస్టాండ్ లోకి బస్సులు వచ్చేలా చూడాలని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆర్టీసీ ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ తో పాటు, యాచారం మండల ఎంపీడీఓతో ఫోన్ లో మాట్లాడారు. మాల్ గ్రామంలో బస్టాండ్ కి కేటాయించిన స్థలాన్ని పరిశీలించి వెంటనే బస్సులు వచ్చే విధంగా చూడాలని ఆదేశించారు. ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పార్టీ నాయకులు తన దృష్టికి తీసుకురావడం పట్ల వారిని అభినందించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఇదే విధంగా తన దృష్టికి తీసుకురావాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు మస్కు నరసింహ, పార్టీ సీనియర్ నాయకులు లిక్కి జంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ లక్ష్మిపతి గౌడ్, బాసాని బుచ్చిరెడ్డి, చిన్నోల మల్లేష్, గిరమోని రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాల్ గ్రామస్తులు అన్నారు.

# రాంలీలా పేరిట ‘కవ్వంపల్లి’ అక్రమ వసూళ్లు

**తిమ్మాపూర్-నవభూమి :** రాంలీలా పేరిట ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆయన అంతరంగికుడితో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ ఆరోపించారు. వసూళ్లు ఆపకపోతే ఎల్ఎండీలోని అమరవీరుల స్తూపం నుంచి ట్యాంక్‌బండ్ అమరవీరుల స్తూపం వరకు వెయ్యి మందితో పాదయాత్ర చేసి, బండారం బయట పెడుతానని హెచ్చరించారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి గెస్ట్‌హౌస్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసలు రాంలీలాకు, ఎమ్మెల్యేకు సంబంధం ఏంటని ప్రశ్నించారు. మహాత్మానగర్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నో ఏండ్లుగా నిర్వహిస్తున్న రాంలీలా వేడుకలను తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఎనిమిదేండ్లుగా కళాకారుల ఆటాపాటలతో నిర్వహించామని, దసరా రోజు వేల కుటుంబాలు ఆనందంగా వీక్షించాయని గుర్తు చేశారు. తామెక్కడ కమిటీ వేసి వేడుకలు నిర్వహిస్తామోనని ముందుగానే కేవలం కాంగ్రెస్ కార్యకర్తలనే కమిటీలో వేసి పోస్టర్ రిలీజ్ చేశారని దుయ్యబట్టారు. తాను వేడుకలు నిర్వహించినప్పుడు అన్ని పార్టీల నాయకులకు అవకాశం కల్పించానని, ఎవరినీ ఒక్క రూపాయి అడగలేదని, సొంతంగా నిర్వహించానని స్పష్టం చేశారు. తాము, తమ నాయకులు కమిటీలో ఉంటే వసూళ్లకు సాధ్యం కాదనే ఆయన అనుచరగణంతో కమిటీ వేసి టార్గెట్ పెట్టారన్నారు. తిమ్మాపూర్ జడ్పీటీసీగా ఉన్న సమయంలో ఒక్కసారి కూడా రాని కవ్వంపల్లి.. నేడు అందినకాడికి దోచుకునేందుకే వస్తున్నాడని ఆరోపించారు. సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించిన రాంలీలా వేడుకలకు అవినీతి మరకలు అంటించవద్దని విాతవువలికారం. వేడుకలు నిర్వహించడం చేతకాకపోతే తప్పుకోవాలని,మాజీ ఎమ్మెల్యేగా తాను, ఎమ్మెల్యేగా ఆయన చెరో 5 లక్షలు కమిటీకి ఇచ్చి వేడుకలు జరిపిద్దామని సవాల్ విసిరారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న పదేండ్లలో ఇంటింటికీ వెళ్లి సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కులు ఇస్తే.. ‘ఇది కాదు అభివృద్ధి అంటే’ అని విమర్శించిన కవ్వంపల్లి.. ఇప్పుడు ‘ఆయన చేస్తున్న వసూళ్లేనా..? అభివృద్ధి అంటే’ అని ధ్వజమెత్తారు. ఇప్పటి వరకు ఒక్క రోడ్డు, కులసంఘ భవనం నిర్మించలేదని, తాను నిధులు ఇచ్చినవే ప్రారంభించుకుంటూ వెళ్తున్నాడని ఎద్దేవా చేశారు.

**షాడో వసూళ్లు తేలుస్తా..**

కవ్వంపల్లికి అంతరంగికుడైన షాడో ఎమ్మెల్యే మురళీధర్‌రెడ్డి చేస్తున్న అరాచకాలు ఎమ్మెల్యేకు తెలిసే జరుగుతున్నాయా..? అని రసమయి సూటిగా ప్రశ్నించారు. ఎమ్మెల్యే, ఆయన అంతరంగికుడు ఎవరెవరిని డబ్బులు అడుగుతున్నారో తన వద్ద అన్ని సాక్ష్యాలున్నాయని, ఆధారాలతోనే మాట్లాడుతున్నానని, ఆ వసూళ్ల సంగతి తేలుస్తానని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రైవేటు వ్యక్తుల వసూళ్ల దందా.. ఏంటని నిలదీశారు. ఆయన బాధితుల్లో కాంగ్రెస్ నాయకులు సైతం ఉన్నారన్నారు. ఆయన పెట్టించే వెకిలి పోస్టులపై చట్టపరమైన చర్యలకు వెనుకాడబోనని స్పష్టం చేశారు..

**సీఎంకు ఫిర్యాదు చేస్తా**


ఎమ్మెల్యే వసూళ్లన్నీ ఇబ్రహీంపట్నంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు కోసమేనని రసమయి ఆరోపించారు. కాలేజీకి 300కోట్లు అవసరమని, ఇప్పటికే వంద కోట్లు వచ్చాయని.. మరో 200 కోట్ల కోసం నియోజకవర్గ ప్రజలు ఎంత ఇబ్బంది పడుతారోనని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ఆయన షాడో ద్వారా రేషన్ బియ్యం అమ్ముకునే వారి నుంచి రియల్, కాంట్రాక్టర్లు, ఇసుక ట్రాక్టర్లు ఇలా ఎవరినీ వదలడం లేదని విమర్శించారు. ఆయన చేస్తున్న చిల్లర రాజకీయాలు, దందాలపై సోషల్ మీడియాలో ప్రశ్నించిన సుదగోని సదిగౌడ్, నాగరాజుతోపాటు మరెందరో యువకుల మీద కేసులు బనాయించారని మండిపడ్డారు. వసూళ్లు ఆపకపోతే డీజీపీ, ముఖ్యమంత్రికి, డీజీపీ ఫిర్యాదు చేస్తానని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వసూళ్లపై కరీంనగర్ సీపీ దృష్టిసారించాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రావుల రమేశ్, రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, ఇనుకొండ జితేందర్‌రెడ్డి, పోరండ్ల సొసైటీ చైర్మన్ సింగిరెడ్డి స్వామిరెడ్డి, నాయకులు బోయిని కొమురయ్య, మాతంగి లక్ష్మణ్, పాశం అశోక్‌రెడ్డి, పొన్నం అనిల్, వడ్లూరి శంకర్, పొన్నాల సంపత్ పాల్గొన్నారు.

**అబద్ధమైతే ముక్కు నేలకు రాస్తా..**

ఎమ్మెల్యే గెలుపు కోసం కష్టపడి పని చేసిన నాయకుడు కాల్వ మల్లేశం వద్దే వసూళ్లు చేసిన కవ్వంపల్లికి రాంలీలా పేరిట వసూలు చేసుకోవడం కష్టమైన పని కాదని రసమయి సెటైర్లు వేశారు. రియల్ ఎస్టేట్ చేసుకుంటున్న వారిని కూడా పీడిస్తున్న విషయం వాస్తవం కాదా..? గన్నేరువరం డబుల్ రోడ్డు కాంట్రాక్టర్‌కు బిల్లులు ఇప్పిస్తానని వసూళ్లు చేసి మోసం చేసింది వాస్తవం కాదా..? అని ప్రశ్నించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఇల్లంతకుంటలో అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తే, దానిని ప్రారంభించి దళితసంఘ నాయకులకు ఖర్చులకు ఇస్తానన్న 20 వేలు ఇవ్వని కవ్వంపల్లి.. రాంలీలాకు సొంతంగా ఖర్చు పెడుతాడా..? అని నిలదీశారు. అధికారులు, ప్రజాప్రతినిధులకు కోటి టార్గెట్ పెట్టింది నిజం కాదా..? ప్రశ్నించారు. ఎప్పుడు ఎలాంటి వసూళ్లు అడుగుతారోనని అధికారులు, కార్యకర్తలు బెంబేలెత్తుతున్నారన్నారు. తాను చెప్పినవి అబద్ధమైతే ముక్కు నేలకు రాస్తానని స్పష్టం చేశారు.



## యంగ్ బాయ్స్ క్లబ్ అధ్యక్షునిగా సంజీవ్




**చొప్పదండి,సెప్టెంబర్29(నవ భూమి) :** చొప్పదండి యంగ్ బాయ్స్ యూత్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఎలిగేటి సంజీవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడి గా యం. డి ఖాజా అలీ, ప్రధానకార్యదర్శి గా యం. డి జహీరొద్దీన్, కోశాధికారిగా సింహాచలం విశ్వమోహన్, ప్రచార కార్యదర్శిగా యం. డి షాబీర్ ని ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులు గా గుంటి శ్యామ్, బి. రమేష్, బొడిగే శేఖర్ గౌడ్, మంద చందు, జిట్ట కుమార్, జే శేఖర్, కడారి మోహన్, ప్రవీణ్, రాచర్ల లక్ష్మణ్, బి.మహేందర్ లు ఎంపికయ్యారు.

## మండల కేంద్రంలో స్వచ్ఛత హి సేవలో భాగంగా పారిశుధ్య పనులు

### కాటారం గ్రామ పంచాయతీలోని పలు వీధులలో ముమ్మరంగా పారిశుధ్య పనులు



**కాటారం,సెప్టెంబర్ 29 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన లో బాగంగా ఆదివారం రోజున కాటారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శకీర్ ఖాన్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం లొ బాగంగా పంచాయతీ సిబ్బందితో ప్రధాన రహదారులు శుభ్ర పరిచారు.అలాగే చెత్త చెదారం రహదారి వెంట ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి ట్రాక్టర్ సహాయంతో గ్రామ పొలిమేర లకు తరలించారు. చికెన్,మటన్ షాప్ ల యజమానులకు రహదారి పై కుళ్లిన మాంసం పడేయద్దని హెచ్చరించారు.పండ్ల,కూరగాయల షాపులు రహదారి పై పెట్టద్దని సూచించారు.మండల కేంద్రం లోని పలు దుకాణాలలో తనిఖీలు నిర్వహించి,ప్లాస్టిక్ వినియోగించ వద్దని తెలిపారు.డ్రైనేజీలు,మురికి గుంటలు సిబ్బందితో శుభ్రం చేయించారు.గారె పల్లి చౌరస్తాలో చెత్త చెదారం లేకుండా సిబ్బందితో పరిశుభ్రంగా చేయించారు.ఈ కార్య క్రమంలో మండల పంచాయతీ అధికారి వీరస్వామి,గ్రామ పంచాయతీ కార్యదర్శి శకీర్ ఖాన్,కారోబర్ దోమల శ్రీనివాస్,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



### సరిగమప సీజన్ 16 ది నెక్స్ట్ సింగింగ్

# యూత్ ఐకాన్ గ్రాండ్ లాంచ్

- ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు.
- అక్టోబర్ 6 నుండి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు, మీ జీ తెలుగులో




**కరీంనగర్, 27 సెప్టెంబరు (నవభూమి):** జీ తెలుగు ఆవిర్భావం నుంచి విలక్షణమైన ఫిక్షన్, నాన్ ఫిక్షన్ షోలు, సూపర్ హిట్ సినిమాలతో ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించేందుకు నిరంతరం కృషి చేస్తోంది. వినోదాల పరంపరను కొనసాగిస్తూ జీ తెలుగు పాపులర్ షో సరిగమప సరికొత్త సీజన్తో వచ్చేస్తోంది. మట్టిలోని మాణిక్యాలను వెలికితీస్తూ అత్యంత ప్రేక్షకాదరణతో విజయవంతంగా 15 సీజన్లు పూర్తిచేసుకున్న జీ తెలుగు సరిగమప తన తదుపరి సీజన్ను ఘనంగా ప్రారంభిస్తోంది. సరిగమప సీజన్ -16 ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ సెప్టెంబర్ 29న, సాంఎం 6:00 ప్రారంభం, అక్టోబర్ 6 నుండి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు మీ జీ తెలుగులో మాత్రమే!తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన గాయకులకు ప్రోత్సహించే లక్ష్యంతో డ్యాన్సింగ్, సింగింగ్ షోలతో మట్టిలో మాణిక్యాలను గుర్తిస్తోంది జీ తెలుగు. ఇందులో భాగంగానే విజయవంతంగా 15 సీజన్లు పూర్తి చేసుకున్న సింగింగ్ షో 'స రి గ మ ప' కొత్త సీజన్ ప్రారంభం కానుంది. ఈ సీజన్లో గాయనీ గాయకులు విలేజ్ వోకల్స్, సిటీ క్లాసిక్స్, మెట్రో మెలోడీస్ అనే మూడు జట్లుగా పోటీపడతారు. ఈ జట్లకు మెంటర్లుగా రేవంత్, రమ్య బెహరా, అనుదీప్ దేవ్ నాయకత్వం వహిస్తారు. ఈ సీజన్ కు ఎనర్జిటిక్ యాంకర్ శ్రీముఖి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తుండగా, సంగీత దర్శకుడు కోటి, ప్రముఖ గాయని ఎస్పీ శైలజ, పాటల రచయిత కాసర్ల శ్యామ్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించనున్నారు.జీ తెలుగు చీఫ్ కంటెంట్ ఆఫీసర్ - అనురాధ గూడూరు మాట్లాడుతూ, "యువ, అసాధారణ ప్రతిభావంతులకు ఎల్లప్పుడూ లాంచ్ ప్యాడ్ గా ఉన్న జీ తెలుగు సరిగమప సీజన్ 16 ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. ఈ సీజన్లో సింగింగ్ యూత్ ఐకాన్ కోసం పోటీ జరుగుతుంది. ప్రతి సీజన్ మాదిరిగానే ఈ సీజన్లోనూ ప్రతిభావంతులైన గాయనీ గాయకులను ప్రోత్సహించడమే మా లక్ష్యం. ఇప్పటికే మనం చూసిన ఎనర్జీ, ప్యాషన్, టాలెంట్ చెప్పుకోదగ్గవి. తమ కలలను నిజం చేసుకోవడమే కాకుండా లక్షలాది మందికి స్ఫూర్తినిచ్చే ఓ వేదికను అందించడమే మా ఉద్దేశం. ఈ సీజన్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటుందని ఆశిస్తున్నాం' అంటూ ధీమా వ్యక్తం చేశారు.

### పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన

# దుద్దిల్ల శ్రీనుబాబు





**కాటారం,సెప్టెంబర్ 29 నవభూమి ప్రతినిధి, :** మలహర్ రావు మండలంలోని అన్సాన్ పల్లి గ్రామములో ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు,శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబు పలు బాధిత కుటుంబాలన పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.ఆన్సాన్ పల్లి గ్రామంలో కంచం సమ్మయ్య, బానోత్ లక్ష్మణ్ నాయక్,గుగులోత్ పీక నాయక్ లు అనారోగ్యంతో మృతిచెందగా వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేసాడు.నాచారం గ్రామము లో ఇసునపు భద్రమ్మ,రొక్కల పెద్ద చంద్రు ఇటీవల మృతి చెందగా వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియ జేసాడు.బాధిత కుటుంబాలకు ధైర్యంగా ఉండాలని,ఎప్పుడూ పార్టీ పరంగా అండగా ఉంటామని వారి గుండెల్లో ధైర్యాన్ని నింపాడు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# ఫోక్ సింగర్ మల్లిక్ తేజ్‌పై రేప్ కేసు

**జగిత్యాల-నవభూమి :** ఫోక్ సింగర్ మల్లిక్ తేజ్‌పై లైంగికదాడి కేసు నమోదయ్యింది. మాయ మాటలు చెప్పి లొంగదీసుకుని ఆత్యాచారం చేసినట్లు ఓ యువతి ఫిర్యాదు చేసింది. బ్లాక్ మెయిల్ చేస్తూ పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడని అందులో పేర్కొంది. తరచూ ఫోన్ చేసి వేధిస్తూన్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. దీంతో మల్లిక్ తేజ్‌పై జగిత్యాల పట్టణ పోలీసులు రేప్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.తనతోపాటు తన కుటుంబ సభ్యులపై దుర్భాషలాడాడని వెల్లడించింది. తనకు సంబంధించిన యూట్యూబ్ చానల్ ఇన్‌స్టాగ్రామ్ ఐడీలు, పాస్‌వర్డ్ మార్చి తనను మానసింగా వేధిస్తున్నాడని తెలిపింది. స్టూడియోలో పలుమార్లు అత్యాచారం చేశాడని పేర్కొంది.ఇటీవల సోషల్ మీడియా సెలబ్రెటీలపై లైంగిక దాడుల కేసులు నమోదవుతున్నాయి. ఫేమస్ యూట్యూబర్ హర్షసాయిపై ఓ యువతి అత్యాచార ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఇక ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై అత్యాచారం కేసునమోదైంది. ప్రస్తుతం నార్సింగి పోలీసుల అదుపులో ఉన్న ఆయనను విచారిస్తున్నారు.

## ఎర్రగుంటపల్లిలో స్వచ్ఛందంగా పారిశుధ్య పనులు





**కాటారం,సెప్టెంబర్ 29 నవభూమి ప్రతినిధి:** కాటారం గ్రామ పంచాయతీ పరిది లోని ఎర్రగుంటపల్లి గ్రామంలో గ్రామ పెద్దల సూచన మేరకు మన పల్లె - మన కుటుంబం అనే నినాదం తో ఎర్రగుంటపల్లి లోని యువకులంతా కలిసి రోడ్డుకు ఇరు వైపులా ఉన్నటువంటి ముండ్ల చెట్లను తొలగించి, రోడ్డుకు ఇరు వైపున ఉన్నటువంటి పిచ్చి చెట్లకు గడ్డి మందు కొట్టారు. రహదారి పై ఉన్న గుంతలు పూడ్చి శుభ్రం చేసారు.ఈ కార్య క్రమంలో ఎర్రగుంటపల్లి లోని యువకులు, పెద్దలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.పలువురు ఎర్రగుంటపల్లి యువకులను ప్రశంసించారు.

## మూగజివి ఎద్దు మృత్యువాత



**మర్పల్లి-నవభూమి :** మూగజివి ఎద్దు మృతి వాత పడ్డ సంఘటన మర్పల్లి మండల పరిధిలో ని పెద్దాపూర్ గ్రామంలోఆదివారం చోటుచేసుకుంది వివరాల్లోకి వెళ్ళితే అదే గ్రామానికి చెందిన నల్ల నర్సింలు అనే రైతు పొలంలో వేసిన పంటకు పిచికారీ చెందుకు మందును భాకిటలొ కలిపి పొలం ఒడ్డున పెట్టి ఉంచడంతో మూగజివి ఎద్దు కు దాహమై పిచికారీ చేసేందుకు కలిపిన మందును త్రాగి అక్కడిఅక్కడే మూగజీవి ఎద్దు మృతి చెందింది దేనితో లక్ష రూపాయల నష్టం వాటిల్లిందని బాధితుడు లబదిభో మంటున్నాడు తనని ఆదుకోవాలని సంబంధిత అధికారులను వేడుకుంటున్నాడు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**నర్సాపూర్ నవభూమి:** ఇటీవలే అనారోగ్యం బారిన పడి మృతి చెందిన కుటుంబాలను ఆదివారం నాడు నర్సాపూర్ శాసనసభ్యులు సొంత లక్ష్మారెడ్డి పరామర్శించారు. కుల్చారం మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామంలో అనారోగ్యంతో ధోడ్లే ఆనంతప్ప కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాలుగా అండగా ఉంటారని ధైర్యం చెప్పారు.అనంతరం అదే గ్రామంలో ఇటీవలే మరణించిన బుమమ్మ మరియు బుజంగం ల కుటుంబాలను పరామర్శించారు. అధైర్య పడద్దని భరోసా ఇచ్చారు. ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్తా, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్ కుమార్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,నాయకులు ముత్యం గారి సంతోష్, ఆంజనేయులు, రవీందర్, సోమ నర్సింలు తదితరులు ఉన్నారు.



### పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన

# మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



















**కాటారం,సెప్టెంబర్ 29 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలం లోని పలు గ్రామాలలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదివారం రోజున పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.కాటారం మండలం గుమ్మళ్ళపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కంకణాల రాజిరెడ్డి ని పరామర్శించి ధైర్యం చెప్పాడు.తడండ్ల పోచయ్య, కోలుగురి రాజయ్య లు ఇటీవల మరణించగ వారి కుటుంబాలను,గారెపల్లి గ్రామంలో తైనేని మల్లయ్య ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని, వి6 రిపోర్టర్ రంజిత్ తండ్రి పెండ్యాల ఆనందం ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించాడు.మద్దులపల్లి గ్రామంలో గడ్డం మల్లమ్మ ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని,కొత్తపల్లి గ్రామంలో పాగే మల్లయ్య ఇటీవల మరణించగ వారి చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించి,ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు జక్కు రాకేష్,కాటారం మండల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి జోడు శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నరివెద్ది శ్రీనివాస్,కొండగొర్ల వెంకటస్వామి, జక్కు శ్రవణ్,మేడిగడ్డ దుర్గారావు, చల్ల శేఖర్,గంట సమ్మయ్య, రాజేంద్రప్రసాద్,ఆత్కూరి బాలరాజు,రత్న రమేష్ రెడ్డి,మానేం రాజబాపు, డోలి కిష్టయ్య,కన్నీరు స్వామి,తాటి రాజకుమార్, రజాకర్, కూర స్వామి,కూర దేవేందర్, మండల బిఆర్ఎస్ పార్టి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి బలోపేతం కోసం కార్యకర్తలు కీలకం

### జిల్లా బీజేపీ అధ్యక్షులు కె.మాధవరెడ్డి

**మోమిన్‌పేట్-నవభూమి.ప్రతినిధి :** భారతీయ జనతా పార్టీ గ్రామస్థాయిలో బలోపేతానికి పార్టీ కార్యకర్తలు కీలకమని జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కె.మాధవరెడ్డి పేర్కొన్నారు ఆదివారం మండల పరిధిలోని మొరంగ పల్లి వెల్చల్ గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల బిజెపి పార్టీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించి 100 బూతులో సభ్యత్వం చేయడం జరిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతరంమొరంగ పల్లి గ్రామంలో100 బూత్ లొ మన ప్రియతమ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని బిజెపి కార్యకర్త నరసింహ రెడ్డి ఇంట్లో టీవీలో చూడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వివేకానంద రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ లీగల్ సెల్ కన్వీనర్ రమేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి,మాజీ అధ్యక్షులు భుజంగ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు ఆ శి రెడ్డి, మండల కార్యదర్శి నరసింహ రెడ్డి బూత్అధ్యక్షులు సీనియర్ నాయకులు ఓబిసి మోచ మండల్ వైస్ ప్రెసిడెంట్ మహేందర్,ప్రతాప్ రెడ్డి, దామోదర్, పి నరసింహారెడ్డి నాగరాజ్ బల్వంత్ రెడ్డి సాయి కిరణ్ అనువర్ధన్ రెడ్డి, చందు మానేయ్య, మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

